భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

3, జనవరి 2026, శనివారం | భారత్ సమాచార్

# సర్పంచ్, వార్డు సభ్యులకు ఘనసన్మానం




**భారత్ సమాచార్, మెదక్ జిల్లా:** జిల్లాలోని రెడ్డిపల్లి ప్రైమరీ స్కూల్‌లో నూతన పాల్గవర్గం సభ్యులకు ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుందర్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జీ.పద్మావతి అశోక్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి జీ.రమేష్, ఉపసర్పంచ్ ఇంద్ర, వార్డు సభ్యులు అందరికీ నూతన సంవత్సరం సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు పూలదండలు, శాలువాలు ద్వారా సన్మానించారు. వారికి గ్రామపంచాయతీ నుంచి స్కూల్ నందు ఏ సమస్యలు ఉన్నా కూడా తీరుస్తామని ఎప్పటికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గ్రామ సర్పంచ్ అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, నక్క ప్రభాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar 